## రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాడని..


ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ జయమ్మ

**బొంరాస్‌పేట్, డిసెంబర్4, ప్రభాతవార్త:** కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి గెలిచిన సందర్భంగా మహంతిపూర్, బొంరాస్‌పేట్ గ్రామాల సర్పంచ్‌లు మహేందర్ మహంతీపూర్ గ్రామం నుండి పార్టీ నాయకులతో కలిసి కొడంగల్ వెంకటేశ్వర స్వామీ దేవాలయం వరకు పాదయాత్ర చేసి మొక్కును తీర్చుకోవడం జరిగింది. బొంరాస్‌పేట్ సర్పంచ్ జయమ్మ మహిళాలతో కలిసిసంఘమేశ్వర స్వామీదేవాలయంలో 100 టెంకాలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి గెలవాలని గతంలో ఎన్నికలకు ముందు వెంకటేశ్వర, సంఘమేశ్వర స్వామీని కొరుకోవడం జరిగిందని ఇప్పుడు ఆ కోరిక నేరవేరిన సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరి గిందని వారు తెలిపారు. న్యాయవాది సంతోష్‌కుమార్, గ్రామమహిళాలు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు


ఘంటసాల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలర్పిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి డిసెంబర్4, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం ఘంటసాల 101వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. గాయకుడు మోహన్ రెడ్డి, ఘంటసాల అభిమాని విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఘంటసాల చిత్ర పటానికి పువ్వుల మాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి, ఘంటసాల పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం స్థానికులకు మిఠా యిలు, పండ్లు పం పిణీ చేశారు. విష్ణువర్ధన్, వెంకట్ రెడ్డి, వెంకటాచారి, పాండు రాజు, వెంకటయ్య, జంగయ్య, శ్రీనివాసులు, అనంతరాములు, పెంటయ్య, పాల్గొన్నారు.

### బోల్తా కొట్టిందిలే ..

# బుల్‌బుల్ పిట్టా..

**-అతి విశ్వాసమే కొడంగల్‌లో బిఆర్ఎస్ కొంపముచ్చిందా?**

**కొడంగల్, డిసెంబర్ 4ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలో రసవత్తరంగా సాగిన పోరులో అతి విశ్వాసమే బీఆర్ఎస్ పార్టీ కొంపముంచిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలో పట్నం నరేందర్‌రెడ్డికి ఉన్న ఇమేజ్‌కు తోడు పార్టీ క్యాడర్ బలంగా ఉన్నా నమ్ముకున్న వాళ్ళే నట్టేట ముంచడంతో ఈ సారి ఎన్నికల్లో బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్టా అన్న చందంగా బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా ఓటమిని చవిచూడాల్సి వచ్చిందని స్వయంగా పార్టీ వర్గాలే పేర్కొనంటున్నాయి. నియోజకవర్గ ప్రజల్లో పట్నం నరేందర్‌రెడ్డి పట్ల ప్రజలకు ఉన్న సదాభిప్రాయంతో ఎలాగైనా గెలుస్తామనే ధీమాలో బీఆర్ఎస్ పార్టీ ద్వితీయశ్రేణీ నాయకులు అరకొరగా ప్రచారం నిర్వహించడంతో పాటు నమ్ముకున్న నాయకుల తీరుతోనే నరేందర్‌రెడ్డి అపజయానికి కారణమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలావుండగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మనగడ లేదని, 6 గ్యారెంటీలు ఉత్తముచ్చటే అంటూ కార్నటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు మంత్రులు కేటీఆర్, హరీష్‌వులతో పాటు ఏకంగా సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై మరీ ముఖ్యంగా రేవంత్‌రెడ్డిపై పదునైన విమర్శలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తు ప్రజలను ఆకట్టుకోవడంలో సఫలీకృతమైన ఓటు రూపంలో మార్చుకోలేక పోయారు. అంతేగాక అధికార పార్టీ రేవంత్‌ను ఈ సారి కూడ ఎలైగైనా ఓడించాలనే పట్టుదలతో బాధ్యతలను ట్రబుల్ షూటర్ హరీష్‌రావుకు అప్పగించారు. అదే క్రమంలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాలతో గ్రామాల వారిగా అభ్యర్థి నరేందర్‌రెడ్డి పర్యటిస్తు ప్రజల మద్దతును కూడగట్టడంలో సఫలీకృతమైనా రేవంత్‌రెడ్డి ముందు తలవంచక తప్పలేదు. వీటితో పాటు నియోజకవర్గంలో వలస ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించిన అధికార బీఆర్ఎస్ అభ్యర్థి ప్రత్యేక దృష్టి సారించి వారిని బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మల్చుకోవడంలో సఫలీకృతం కాలేకపోయాడనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

### బీఆర్ఎస్ డబ్బులకు ఓటర్లు లొంగలేదు

**మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబర్ 4ప్రభాతవార్త** బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంచిన డబ్బులకు కొడంగల్ ఓటర్లు లొంగలేదని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ఓటుకు రూ. 2వేలు చొప్పున పంపిణీ చేసినట్లు ప్రచారం జరిగిందన్నారు. నగదు పంపిణీ వల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయోమోనని అనుమానం వ్యక్తమైయ్యాయని పేర్కొన్నారు. అయితే కొడంగల్ ప్రజలు అభిమానానికి ఆత్మ గౌరవానికి ఓటు వేసినట్లు తెలిపారు. భారీ మోజార్టీతో రేవంత్‌రెడ్డిని గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీసీ ఏన్గుల భాస్కర్, డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ, హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని సన్మానించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్‌చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డిలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు, ఆనంద్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్ తదితరులు సన్మానం చేశారు.

### గంజాయి కేసులో నిందితుడికి జైలు శిక్ష

**ధారూర్ డిసెంబర్4, ప్రభాతవార్త :** అక్రమంగా గంజాయి విక్రయించిన వ్యక్తికి రెండు సంవత్సరాలు శిక్ష విధిస్తూ వికారాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీకాంత్ సోమవారం తీర్పు చెప్పారు. క్రైమ్ నెంబర్ 163/2021 గల నిందితుడిని విచారణలో నేరం రుజువు కావడంతో ఫైమేరకు శిక్ష, జరిమానా రూ. 2000 వేలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

### ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన సిహెచ్ మల్లారెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**శామీర్‌పేట, డిసెంబరు 4, ప్రభాతవార్త**

మేడ్చల్ ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన చామకూర మల్లారెడ్డిని శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు పలువురు ఆయన నివాసంకు వెళ్లి అభినందనలు తెలియజేశారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలం నుంచి పలువురు బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి నివాసంకు చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ నర్సింహ్మారెడ్డి, చాంద్‌పాష, డి.మైసయ్య, వంగ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచు నర్ల రమేశ్‌యాదవ్, వార్డుసభ్యులు డి.శ్రీకాంత్‌గౌడ్, డి.నవీన్, ఉప్పలయ్య, నాయకులు సత్యనారాయణ, వి.మురళి, బి.రవి, జి.విష్ణు, బి.చందర్, సుధాకర్‌రెడ్డి, వి.శేఖర్, జి.సత్యం, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాసంకు వెళ్లి కలిసి ఆయనకు వారు అభినందనలు తెలియజేశారు.


శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్లారెడ్డి నివాసంకు వెళ్లి అభినందనలు తెలిపిన దృశ్యం

# సిట్టింగుల తలరాత మార్చిన వికారాబాద్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పదేండ్ల పోరాట ఫలితంగా ఈ ఎన్నికల్లో విజయాలు దక్కించుకుంది. రాష్ట్రంలో మ్యాజిక్ ఫిగర్ సాధించడమే కాకుండా వికారాబాద్ జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలలో సిట్టింగ్ బీఆర్ఆర్ ఎమ్మెల్యేలను మట్టి కరిపించి జయకేతనం ఎగురవేశారు. సీఎం అభ్యర్థిగా జరిగిన ప్రచార ప్రభావం కొడంగల్‌లో ఎనుముల రేవంత్‌రెడ్డిని విజయతీరాలకు చేర్చింది. సుమారు 30 వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు. 2009, 2014లో గెలుపొందిన రేవంత్ 2018లో ఓడిపోయారు. కానీ మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలుపొంది సత్తా చాటుకున్నారు. ఈసారి కామారెడ్డి, కొడంగల్‌లో పోటీ చేసిన ఆయనకు సొంత నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీ అందించారు. తెలంగాణ సీఎం అభ్యర్థిగా ప్రజలే విస్తృత ప్రచారం చేసి గెలిపించారు. అధికార పార్టీకి చెందిన పట్నం నరేందర్ తరపున సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటీ రామారావు, పట్నం మహేందర్‌రెడ్డి ప్రచారం చేసినా ఫలితం దక్కలేదు. వాస్తవానికి నరేందర్‌రెడ్డి గడచిన ఐదేండ్లుగా నియోజకవర్గానికే ఎక్కువ సమయం కేటాయించారు. ప్రతి రౌండ్‌లో రేవంత్ ఆధిక్యత సాధించడం గమనార్హం. ప్రియాంక గాంధీ స్టార్ క్యాంపెనర్‌గా వచ్చారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఆయన తనయులు ముద్దప్ప, జగదీశ్వర్, రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మైనార్టీ నేత యూసూఫ్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు గట్టిగా పని చేసి అభ్యర్థి విజయానికి దోహదపడ్డారు. దౌల్తాబాద్, మద్దూరు, కోస్గి, గుండుమాల్, దుద్యాల, బొంరాస్‌పేట, కొడంగల్ మండలాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. అయితే, ఇందులో సగం మండలాలు మహబూబ్‌నగర్ జిల్లాలోకి వస్తాయి. నాలుగు మండలాలు వికారాబాద్ పరిధిలో ఉన్నాయి.

**సా లీడ్ తెచ్చుకున్న టీఆర్ఆర్**

పరిగిలో డీసీసీ అధ్యక్షుడు టీ.రామ్మోహన్‌రెడ్డి ఘన విజయం సాధించడం గమనార్హం. సమీప బీఆర్ఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డిని ఓడించారు. ఈ నియోజకవర్గంలో డబ్బు ప్రభావం పెద్దగా చూపెట్ట

**గులాబీ కోటలో కాంగ్రెస్ పాగా**

లేదు. టీఆర్ఆర్ వ్యక్తిత్వం, నిజాయతీ, ముక్కుసూటితనం వంటి వ్యక్తిగత కారణాలు విజయతీరాలకు చేర్చాయి. వీటితో పాటు తాండూరులో గెలుపొందిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఆయన సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ప్రభావం కూడా టీఆర్ఆర్ విజయానికి దోహదపడ్డాయి. కులకచర్ల, గండీడ్, చౌడాపూర్ మండలాల్లో బుయ్యని బ్రదర్స్‌కు మంచి పట్టు ఉంది. తమ క్యాడర్‌ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేర్పించి టీఆర్ఆర్‌గా అండగా నిలవడంతో 22 వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు. పరిగి రూరల్, అర్బన్, పూడూరు దోమ మండలాల్లో కూడా టీఆర్ఆర్ మంచి ఆధిక్యత సాధించారు. 2014 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన టీఆర్ఆర్ 2018లో ఓటమి చెందారు. హరీశ్వర్‌రెడ్డి మూడు నెలల క్రితమే చనిపోయినా కొప్పులకు పెద్దగా సింపతీ చూపలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మాస్ లీడర్‌గా పేరున్న హరీశ్వర్‌రెడ్డి మాదిరిగా బడుగు, బలహీనులను అనుకూలంగా మార్చుకోలేదని అంటున్నారు.

**మెతుకు పై గడ్డం విక్టరీ**

వికారాబాద్‌లో మాజీ మంత్రి గడ్డం ప్రసాదకుమార్ తన ఖాతాలో మూడో విజయాన్ని వేసుకున్నారు. సమీప సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌పై భారీ మెజార్టీ సాధించారు. 2008 ఉప ఎన్నిక, 2009 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన మంత్రి పదవి నిర్వహించిన ప్రసాద్ 2014, 2018 ఎన్నికల్లో ఓటమి చెందారు. మూడేండ్ల క్రితం ప్రసాద్ సతీమణి కన్నుమూశారు. తీవ్ర మనస్థాపానికి గురైన ప్రసాద్‌కుమార్ ఎక్కువ సమయాన్ని నియోజకవర్గ ప్రజలకు కేటాయిస్తున్నారు. గతంలో ఆయనకు వ్యతిరేకంగా పనిచేసిన నాయకులంతా ఒక్కొక్కరుగా ప్రసాద్‌కు అండగా నిలిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా అనేకమార్లు సీఎం కేసీఆర్, కేటీఆర్‌లకు ముఖ్య నేతలంతా ఫిర్యాదు చేసినా ఆయన వైఖరిలో మార్పు రాలేదంటున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ కొండల్‌రెడ్డి తదితర సీనియర్లంతా కాంగ్రెస్‌లో చేరి ప్రసాద్ విజయానికి తమ వంతు పాత్ర పోషిం చారు. ట్రబుల్ షూటర్‌గా రంగంలోకి దిగిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రభావం జిల్లాలో పెద్దగా చూపలేకపోయింది. ఆయన కూడా నాన్ లోకల్ కావ డం వల్ల స్థానిక నాయకులు రంజిత్ సూచనలను బేఖా తరు చేశారని తెలుస్తుంది. వికారాబాద్ అర్బన్, రూరల్, మోమిన్‌పేట, ధారూరు, మర్పల్లి, బంట్వారం, కోటపల్లి (సగం), నవాబ్‌పేట (సగం) మండలాలు ఈ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి.

**తీస్ దిన్‌మే ఎమ్మెల్యే బన్‌గయా**

ఇక తాండూరు విషయానికి వస్తే తొలిసారి పోటీ చేసి కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యేగా గెలుపొంది బుయ్యని మనోహర్‌రెడ్డి అందరినీ ఆకట్టుకున్నారు. ఆయన పరిగి నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ ఆశించారు. గతంలో జడ్పీటీసీగా, ప్రస్తుతం డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న మనోహర్ పరిగిలో పాగా వేయాలనుకున్నారు. సర్వేలన్నీ బీఎంఆర్‌కు అనుకూలంగా ఉన్నా బీఆర్ఎస్‌లో సిట్టింగులకే ప్రాధాన్యత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తాండూరు టిక్కెట్ ఇవ్వడంతో 6 వేల పైచిలుకు ఆధిక్యతతో విజయం సాధించారు. సీఎం కేసీఆర్ నమ్మకస్తుడైన సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని బీఎంఆర్ ఓడించారు. లోకల్, నాన్ లోకల్ అంశాన్ని పైలెట్ పదేపదే ప్రచారం చేశారు. కానీ.. డ్రగ్స్, దౌర్జన్యాలు, అరాచకాలు, భూకబ్జాల అంశాలను బీఎంఆర్ సంధించారు. ఈ అస్త్రాలు యువత, వ్యాపారవాణిజ్య వర్గాలను ఆలోచింపజేశాయి. మైనార్టీలు, వ్యాపారులు, యువకులు, మేధావులు సైలెంట్ ఓటింగ్‌కు పాల్పడటంతో తాండూరు టౌన్‌లో కాంగ్రెస్‌కు భారీ ఆధిక్యత వచ్చింది. బషీరాబాద్, పెద్దేముల్, తాండూరు, యాలాల, కోటపల్లి (సగం) మండలాల్లో కూడా ఇతర వర్గాల ఓటర్లలో ఎక్కువ శాతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని అంటున్నారు. ఏది ఏమైనా జిల్లాలో డబ్బు, అధికార ప్రభావం పెద్దగా చూపెట్టలేకపోయింది. ఓటర్లు బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు.

# తలకొండపల్లిలో పుంజుకున్న కాంగ్రెస్, బిజెపి

### స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఓట్లకే పరిమితమైన బిఆర్ఎస్

**తలకొండపల్లి డిసెంబర్4, ప్రభాతవార్త:** అసెంబ్లీకి జరిగినా ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పైచేయి సాధించి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి తన సమీప ప్రత్యర్థి తల్లోజు ఆచారిపై 5వేల 410 ఓట్ల మెజార్టీతో అనూహ్యంగా గెలుపొందారు. కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా బిఆర్ఎస్ నుంచి రెండవసారి ఎమ్మెల్సీగా గెలుపొందారు. రాష్ట్రా అసెంబ్లికి జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్‌ను కాదని తనకు బిఆర్ఎస్ నుంచి టికెటు ఆశించి బంగపడ్డారు. అయినా చివరి నిమిషంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ నుంచి కల్వకుర్తి టికెటు దక్కించుకొని పోటిలో నిలిచారు. కసిరెడ్డి నారాయణ రెడ్డిది స్వగ్రామము తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామం కావటంతో ఇక్కడి మండల ప్రజలు అభ్యర్థులపై మొదట బిన్నభిప్రాయాలు చూపించారు. గత 3 సార్లుగా ఎమ్మెల్యేగా గెలుపొందిన జైపాల్ యాదవ్ గతంలో ఇదే మండలానికి చెందిన చల్లింపల్లి గ్రామస్థుడు కావటం గమనార్హం. బిఆర్ఎస్ నుంచి మళ్లీ టికెటు దక్కించుకొని పోటిలో నిలిచారు. తలకొండపల్లి నుంచి ఇండిపెడెంట్‌గా జడ్పిటిసిగా పోటీ చేసి మండల పరిషత్ అధ్యక్ష స్థానంతో పాటు జడ్పిటిసి, సింగిల్ విండో చైర్మన్ స్థానలను కైవసం చేసుకున్న ఉప్పల వెంకటేష్ వర్గం ఈసారి జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో అనుహ్యంగా బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతు పలికి మండలంలోని ఉన్న గ్రామాలలో ప్రచారం బాధ్యతలు నిర్వహించారు. ఒక్క వైపు కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఉప్పల వెంకటేష్‌లు తలకొండపల్లి మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రచారాలు నిర్వహించారు. తుదకు ఆదివారం వెలువడిన ఫలితంలో కాంగ్రెస్ పార్టీకి 1683 ఓట్ల అధిక్యంతో మొదటిస్థానంలో నిలిచారు. మరోవైపు అంగబలం ఏలాంటి ప్రజాప్రతినిధులు లేని తల్లోజు ఆచారి కూడా తలకొండపల్లి మండలంలో ఉత్సాహంగా దూసుకొచ్చి అతిపెద్ద సంఖ్యలో ఓట్లు రాబట్టారు. రెండవ స్థానంలో 9509 ఓట్లతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చేమటలు పట్టించారు. మొదటి నుంచి తలకొండపల్లి మండలంలో బిఆర్ఎస్‌కు మంచి పట్టుందంటు చెప్పుకొని పెద్ద మొత్తంలో ఇతర పార్టీల కంటే అధికంగా ఓట్లు సాధిస్తామంటు దీమాలో ఉన్నప్పటికి కేవలం 8525 ఓట్లతో 3వ స్థానానికి పరిమితమయ్యారు. గత 2018లో జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం 11వేల 195 ఓట్లు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. ఎలాంటి ఆర్బాటాలు, హంగు లేకుండా బిజెపి 9509 ఓట్లతో రెండవస్థానం సాధించింది. కేవలం 8వేల525 ఓట్లతో అధికార పార్టీ 3వ స్థానంలో నిలువటంతో మండల బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆశ్చర్యానికి గురైనారు. 2019 స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, ఉప్పల వెంకటేష్ వర్గం కలిసి పోటీ చేసి మొత్తం 16 వేలపై చిలుకు ఓట్లు సాధిస్తే బిఆర్ఎస్ పార్టీ 8వేలపైచిలుకు మాత్రమే ఓట్లు సాధించి ప్రస్తుతం జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీ 8525 ఓట్లతో పాత రికార్డునే పునరుద్ఘాటించింది. కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా ముందుకెళ్లి ఎవ్వరు ఉహించని విధంగా 11వేల 195 ఓట్లతో మొదటి స్థానంలో నిలువగా 9509 ఓట్లతో బిజెపి రెండవ స్థానంలో నిలిచి మండల ప్రజలను ఆలోచింప చేసినట్లు పలువరు మండల ప్రజలు తెలుపుతున్నారు.

# కందుకూరులో బిఆర్ఎస్ అధిక్యం

### మహేశ్వరంలో నియోజకవర్గంలో విజయఢంఖా మోగించిన సబితాఇంద్రారెడ్డి

**కందుకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** శాసనసభకు జరిగిన సాధారణ ఎన్నికలలో మహేశ్వరం నియో జకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి పి సబితాఇంద్రారెడ్డి తన సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పై 26,320 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మూడవ స్తానంలో కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్ నిలిచారు. ఉత్కంట భరితంగా సాగిన ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి విజయ ధంఖా మోగించారు. బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డికి 1,25,416 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్‌కు 99,096 ఓట్లు వచ్చాయి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారిలక్ష్మారెడ్డికి 70,515 ఓట్లు వచ్చాయి, నియోజకవర్గం పరిదిలో పోలైన ఫోస్టల్ బ్యాలెట్‌లు పార్టీల వారిగా బిజెపికి 1168, కాంగ్రెస్‌కు 1126, బిఆర్ఎస్‌కు 825 పోలైనట్లు అధికారులు ప్రకటించారు. మండల పరిదిలోని 35 గ్రామపంచాయతీల పరిది లోని 61 పోలింగ్ కేంద్రాలలో ప్రధానరాజకీయ పార్టీలకు 39,934 ఓట్లు పడగా అందులో బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డికి 14,570 ఓట్లు రాగ, కాంగ్రెస్ అభ్యర్థి కె లక్ష్మారెడ్డికి 12,991 ఓట్లు పడ్డాయి. బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ కు 12,373 ఓట్లు వచ్చాయి. మండలంలో ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డికి 1579 ఓట్ల అధిఖ్యం అందించారు. మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగించినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం నియోజకవర్గం ప్రజలకు విజయం సాదించామన్న పూర్తిస్తాయి ఆనందం లేకుండా పోయింది. మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి విజయంసాదించిందన్న అనందంతో కార్యకర్తలు పటాకాలు కాల్చి సంబురాలు జరుపుకోగా రాష్ట్రంలో అధికారం చేపట్టబోతున్నామన్న అనందంలో కాంగ్రెస్ శ్రేనులు సంబురాలు జరుపుకున్నారు.

గ్రామాలలో రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో ఉంచుకుని అధిపత్యం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు నాయకులు పోటాపోటీగా సంబురాలు జరుపుకున్నారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత కొత్తగా ఏర్పడిన మహేశ్వరం నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు ఎన్నికలు జరిగాయి ఇక్కడ ప్రజలు సబితాఇంద్రారెడ్డి మూడుసార్లు పోటీ చేసింది మూడు పర్యాయాలు గెలిచింది. సమైఖ్య రాష్టంలో 2009 సంవత్సరంలో మొదటిసారి ఇక్కడి నుండి ఎన్నికైంది.

ప్రత్యేక తెలంగాణ ఎర్పడిన తరువా త 2014 లో జరిగిన ఎన్నికలకు దూరంగా ఉంది. అసమయంలో పోటీలో ఉన్న టిడిపి అభ్యర్థి తీగల క్రిష్టారెడ్డి గెలిచారు. అతరువాత 2018లో 2023 జరిగిన ఎన్నికలలో పోటీచేయగా నియోజకవర్గం ప్రజలు సబితారెడ్డిని అదరించి గెలిపించుకున్నారు. మండల పరిదిలొ గ్రామాల వారిగా ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు పోలైన ఓట్ల వివరాలు ఈ విదంగా ఉన్నాయి.

**గ్రామంపేరు బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ అధిక్యం**

చిప్పలపల్లి 422 315 183 బిజెపి మురళీనగర్ 216 231 245 కాంగ్రెస్ దన్నారం 324 296 219బిజెపి పులిమామిడి 453 404 377 బిజెపి దావూద్‌గూడ 173 453 133 బిఆర్ఎస్ బాచుపల్లి 151 381 433 కాంగ్రెస్ నేదునూరు 762 1474 1172 బిఆర్ఎస్ దాసర్లపల్లి 292 545 548 కాంగ్రెస్ ముచ్చర్ల 406 463 390 బిఆర్ఎస్ ఉట్లపల్లి 275 241 148 బిజెపి సార్లరావులపల్లి 89 333 322 బిఆర్ఎస్ సాయిరెడ్డిగూడ 170 256 310 కాంగ్రెస్ కొత్తగూడ 434 502 268 బిఆర్ఎస్ జైత్వారాం 333 316 421 కాంగ్రెస్ కొత్తూర్ 402 400 288 బిజెపి గూడూరు 711 575 329 బిజెపి కందుకూరు 468 939 1128 కాంగ్రెస్ దెబ్బడగూడ 651 539 713 కాంగ్రెస్ తిమ్మాయపల్లి 131 270 290 కాంగ్రెస్ మీర్ఖాన్‌పేట్ 275 600 569 బిఆర్ఎస్ బేగరికంచ 86 177 217 కాంగ్రెస్ ఆకులమైలారం 795 634 714 బిజెపి గుమ్మడవెల్లి 640 493 531 బిజెపి కొలన్‌గూడ 132 123 189 కాంగ్రెస్ మాదాపూర్ 296 222 395 కాంగ్రెస్ తిమ్మాపూర్ 1085 936 216 బిజెపిజబ్బార్‌గూడ 155 91 93 బిజెపి బేగంపేట్ 474 496 329 బిఆర్ఎస్ రాచులూర్ 494 350 511 కాంగ్రెస్ కటికపల్లి 158 102 105 బిజెపి లేమూరు 581 1000 917 బిఆర్ఎస్ అగర్‌మియాగూడ 186 179 137 బిజెపి సరస్వతిగూడ 153 195 151 బిఆర్ఎస్.


ఆత్మహత్య చేసుకున్న ప్రేమజంట

## ఉరివేసుకొని ప్రేమజంట ఆత్మహత్య

**బొంరాస్‌పేట్, డిసెంబర్4, ప్రభాతవార్త :** దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లగచర్ల గ్రామానికి చెందిన ఎండి మస్కాన్(21)దినసరి కూలీ, అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక మీనాక్షి(13) హకీంపేట్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. వీరు ఇద్దరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారనే విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారి ఇండ్లలో ఇద్దరిని మందలించడం జరిగిందన్నారు. ఇంట్లో వారు మందలించడంతో మనస్థాపానికి గురైన ప్రేమికులు సోమవారం తెల్లవారుజామున 3గంటలకు గ్రామశివారు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న విషయంను గ్రామస్తులు పోలీస్‌లకు తెలియజేయడంతో ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలంకు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించికేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఉంటారా..? ఊడుతారా..?

**ఎన్నికల్లో పోలీసుల ఏకపక్ష తీరుపై విమర్శలు**

**నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలుంటాయా?**

**తాండూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అధికార బీఆర్ఎస్ పార్టీకి ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసు అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులు ఉంటారా.. ఊడుతారా..? అన్న అయోమయ పరిస్థితి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఓటమి పాలవ్వడంతో.. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసు అధికారులను ప్రభుత్వం ప్రమోషన్‌లతో ఉన్నతస్థాయికి సాగనంపుతారా.. లేకా ఎన్నికల నిబంధనలు ఉల్లంగించడంపై చట్టరిత్య చర్యలు తీసుకుంటారా అంటూ జోరుగా చర్చించుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో అసెంబ్లీ ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చి నామినేషన్ దాఖలు నుండి చివరకు ఎన్నికలు ముగిసేవరకు పోలీసుల అధికారులు, సిబ్బంది.. ఏకపక్షంగా అధికార బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా వ్యవహరించారంటూ ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. నామినేషన్ దాఖలు సమయంలో అధికార బీఆర్ఎస్ అభ్యర్థి నిబంధనలు ఉల్లంగించి ఏకంగా తన వాహన కాన్వాయ్‌తో నామినేషనల్ కేంద్రంలోకి వచ్చినా పోలీసులు అడ్డుకోలేరని.. ఎన్నికల రోజు కూడ పోలింగ్ కేంద్రాలలోకి బీఆర్ఎస్ అభ్యర్థి తన అనుచరులతో వెళ్లి సెల్ఫీలు దిగినా.. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా నాయకులు ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు అధికారులు మూటగట్టుకున్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చకచకా జరిగిపోతుండటంతో.. ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## పీసీసీ అధ్యక్షులు రేవంత్ అభయం.. గురునాథ్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఖాయం

**ఎమ్మెల్సీ రేసులో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప**


మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, డిసెంబర్ 4ప్రభాతవార్త :** కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు బాధ్యతను అప్పగించడంతో పార్టీ అదిష్ఠానం ఆదేశానుసారం ఎన్నికల్లో అభ్యర్థి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఘనవిజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అభయం తప్పక లభిస్తుందని, త్వరలోనే ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం ఖాయమనే చర్చలు నియోజకవర్గంలో జోరందుకు న్నాయి. గతంలో జరిగిన అసెంబ్లీలో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా నిలిచి ఆయన విజయంలో ప్రముఖ పాత్ర పోషించిన గురునాథ్‌రెడ్డికి అప్పట్లో ఆ పార్టీ అదిష్ఠానం రాష్ట్రస్థాయిలో పదవి కట్టబెడుతామని ఇచ్చిన హమీని విస్మరించడంతో నాటి నుంచి అసంతృప్తిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షులు చర్చలు జరిపి గత సంవత్సరం కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పదవిని ఇచ్చేందుకు ఇరువురి మద్య ఒప్పందం కుదిరిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో తాను పీసీసీ హోదాలో రాష్ట్రస్థాయిలో పర్యటించడంతో కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించచే బాధ్యతను గురునాథ్‌రెడ్డికి అప్పగించారు. అదే సమయంలో కొడంగల్‌లో కాంగ్రెస్ గెలిస్తే సముచిత స్దానం కల్పిస్తామని ఏఐసీసీ దూతలు, పీసీసీ అధ్యక్షులు గురునాథ్‌రెడ్డికి అభయమిచ్చారు. అంతేగాక ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను తన భుజాలపై వేసుకొని శక్తివంచన లేకుండా కృషి చేశారు. దీంతో కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో త్వరలోనే ఎమ్మెల్సీ పదవి గురునాథ్‌రెడ్డికి ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో త్వరలోనే 4 ఎమ్మెల్సీ స్దానాలు ఖాళీ అవుతున్న క్రమంలో మొదటి జాబితాలోనే ఎమ్మెల్సీగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి ప్రాధాన్యత దక్కనుందనే ఊహగానాలు వినిపిస్తున్నాయి. 5 సార్లు ఎమ్మెల్యేగా సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉన్న గురునాథ్‌రెడ్డి సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవికి ఎంపిక చేయాలని నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్య కర్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు. కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డిని ఓడించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గెలుపు కోసం కృషిచేసి కొడంగల్ విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా అందించిన గురునాథ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానం ఎమ్మెల్సీ పదవికి తప్పక ఎంపిక చేస్తారనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మూడు పర్యాయాలు ఎంపీపీగా సేవలు అందిస్తున్న ముద్దప్పపై అధిష్ఠానం సైతం అనుకూలంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అభినందనల వెల్లువ

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరికెపూడి గాంధీ మూడవసారి ఘన విజయం సాధించడం పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు సంక్షేమ సంఘాల సభ్యులు, కుల సంఘాలు వివేకానందనగర్ కాలనీలోని ఆయన నివాసానికి తరలివచ్చి అభినందనలు తెలియజేశారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో పలువురు సగర సంఘం నేతలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం అధ్యక్షులు అర్కె దయాసాగర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత అరికెపూడి గాంధీకి దక్కుతుందని ప్రజలు అతనిపై ఉంచిన విశ్వాసంతోనే మూడవసారి విజయం సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, చంద్రమోహన్ సాగర్, గౌని శీను సాగర్, కెపి శివసాగర్, వెంకటరమణ సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్‌రెడ్డి ఎమ్మెల్యేని కలిసి శాలువాతో సన్మానం చేసి స్వీట్లు తినిపించి మూడవసారి గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్‌రెడ్డి నాగేందర్‌రెడ్డి, సూర్యనారాయణ, జి.ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు. ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో అరికెపూడి గాంధీ గెలుపొందిన సందర్భంగా పాపిరెడ్డినగర్ నుండి పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గాంధీ నివాసానికి బయలుదేరి వెళ్ళారు. శాలువాతో చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇతర నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ చేసిన అభివృద్ధి పనులే గెలిపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్‌రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్‌రెడ్డి, బాలనర్సయ్య, ఎడ్ల సంపత్‌రెడ్డి, రాజనర్సింహా రెడ్డి, సునీల్, దాకూరి అక్కిరెడ్డి, స్వామి, మహేందర్‌రెడ్డి, సాయిబాబా, రామకృష్ణారెడ్డి, నాగరాజు, బాలశౌరి, లక్ష్మణ్ మేస్త్రీ, మల్లేశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### మాజీ మంత్రి తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 4 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా 3వ సారి బారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు లక్ష్మిబాల్ రెడ్డి, హేమలత, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారీలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తలసాని అభిమానులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పలు బస్తీలు, కాలనీలకు చెందిన ప్రతినిధులు పెద్ద ఎత్తున తలసాని నివాసానికి తరలివచ్చి ఆయనకు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2014 తరువాతనే సనత్ నగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలు, కాలనీలు, కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ ఇన్‌ఛార్జి గు ర్రం పవన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, సంతోష్, లలితా చౌహాన్, లక్ష్మిపతి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే లాస్య



కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు అభినందనలు తెలియజేస్తున్న బిఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, డిసెంబర్4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధేతన ధ్యేయమని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లాస్య నందితకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ తన తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్నలాగే తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్ నిలయం అంబేద్కర్ నగర్ బిఆర్ఎస్ నాయకులు నివేదిత, బాబయ్య యాదవ్, భాస్కర్ ముదిరాజ్, దాసరి కర్ణకుమార్, దాస్, కొండయ్య, శంకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కావూరి వెంకటేష్

మెహిదీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావూరి వెంకటేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కావూరి వెంకటేష్‌కు మైనంపల్లి పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కావూరి వెంకటేష్ మాట్లాడుతూ..తాను టిఆర్ఎస్ పార్టీని స్థాపించిన నాటినుంచి కార్వాన్ నియోజకవర్గంలో క్రియాశీలకంగా పనిచేశానని, ఉద్యమనాయకుడిగా తనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో ఎన్నో పోరాటాలు చేశానని తెలిపారు. గత 22 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తే తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా తనకు అవకాశాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు గ్రేటర్ ఎన్నికల్లో అవకాశాలు కల్పించినా ఉద్యమనాయకులతో కలిసి జియాగూడ, గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్లను గెలిపించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కార్వాన్‌లో ఉద్యమ సమయం నుంచి పనిచేసిన ఏకార్యకర్తకు డబుల్ బెడ్‌రూం, దళిత బంధు రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని తెలిపారు. త్వరలోనే కార్వాన్‌లోని ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్నారు.

## ముషీరాబాద్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుని రాజీనామా

ముషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కే.నర్సింగ్ ప్రసాద్ తన అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు తాను వెన్నంటే ఉండి ఆయన విజయాలకు శాయశక్తుల కృషి చేస్తూ వస్తున్నానని గుర్తు చేశారు. ఇటీవల ముషీరాబాద్ రాజకీయాలు తనను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని, అయినప్పటికీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇంతకాలం గోపాల్ విజయం కోసం తమ కార్యకర్తలు, నాయకులను కలుపుకుని పనిచేసి, ఆయనకు విజయం సాధించిపెట్టామని తెలిపారు. తమ కష్టం ఫలించిందని, ఎమ్మెల్యేగా ముఠా గోపాల్‌ను గెలిపించుకోగలిగినందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. గోపాల్ విజయం కోసం మాత్రమే ఇంతకాలం పదవిలో కొనసాగానని, ఇక ఎన్నికలు ముగిశాయి కాబట్టి తాను నిర్ణయించుకున్న ప్రకారం రాజకీయాల నుండి తప్పుకుంటున్నానని తెలిపారు. తనకు ఎన్ని అవకాశాలు వచ్చినా, కేవలం బీఆర్ఎస్ పార్టీ కోసం, గోపాల్ విజయం కోసం పనిచేశానని, అయినప్పటికీ తనలాంటి సీనియర్ నాయకులకు పార్టీలో తగిన విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నేటి రాజకీయాలలో తాను ఇమడలేక పార్టీ సభ్యత్వానికి, తన అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని వివరించారు. తన మీద అభిమానంతో, తనతో ఇన్నాళ్లు కలసి పనిచేసిన తన తోటి కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదములు తెలియచేశారు.

## సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ అభిమానులు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ విజయం పట్ల సంబరాలు చేసుకుంటున్న హైదర్షాకోట్ బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా నాలుగోసారి ప్రకాశ్‌గౌడ్ విజయం దుందుభిని మ్రోగించడంతో హైదర్షాకోట్ బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఉదయం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి కార్యాలయంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని, ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రకాశన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినదించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ వాలిపోయే నాయకుడు మన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అని పేర్కొన్నారు. ఏ సమస్యను తన దృష్టికి తీసుకెళ్ళినా దగ్గరుండి పరిష్కరిస్తుండడం వల్లనే ప్రజలంతా మూకుమ్మడిగా నాలుగోసారి ఆయనకే పట్టం కట్టారన్నారు. కుగ్రామాలున్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి చేసిన ఘనత ప్రకాశ్‌గౌడ్‌కే దక్కుతుందన్నారు. వేల కోట్ల రూపాయల నిదులు తీసుకువచ్చి ప్రణాలికబద్దంగా ఖర్చు చేయడం వల్లనే నేడు అన్ని గ్రామాలలో మౌళిక వసతులు మెరుగయ్యాయన్నారు. మంచి నేతను మరోమారు అసెంబ్లీకి పంపించిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ సంబరాలలో కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి దంపతులు, సీనియర్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్, దశరత్, యాదిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభోత్సవం



స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌థ వెంకట్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : సూరారం కాలనీ కృషి హై స్కూల్ స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం రామ్ లీలా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇ. వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కూడా రాణించాలని, పోటీలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఓడిపోయినా వాళ్ళు ఏమాత్రం బాధపడకుండా మరింత పట్టుదలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పోరంకి శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యాయు బృందం స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే వివేకానందకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ శ్రేణులు

నిజాంపేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : చరిత్రను తిరగరాస్తూ 85576 ఓట్ల మెజార్టీతో నూతన రికార్డులను సృష్టించి రాజకీయ చదరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత, హ్యాట్రిక్ వీరుడు ఎమ్మెల్యే కెపి వివేకానందకు సోమవారం శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి భారీ సంఖ్యలో చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీలు చినంగి వెంకటేశం ముదిరాజ్, సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూర్గబావి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజవర్గానికి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గజమాలలు, శాలవాలతో వివేకానందను ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే వివేకానందను సన్మానించిన ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదనరాజు**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం సుచిత్రకు చెందిన ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదనరాజు ఎమ్మెల్యే కెపి వివేకానందను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాధవరం కృష్ణారావుకు అభినందనలు



కూకట్‌పల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో మూడవసారి విజయం సాధించిన మాధవరం కృష్ణారావును సోమవారం ఆయన నివాసం వద్ద కూకట్‌పల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లతో పాటు డివిజన్‌లో అధ్యక్ష కార్యదర్శులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తదితరులు శాలువాతో సత్కరించి పూలబొకె అందజేసి కృష్ణారావుకు అభినందనలు తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన యువ నాయకుడు కురుమయ్యగారి కమలాకర్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లికి చెందిన పలువురు నాయకులు సుధాకర్‌రావు, ఎర్రవల్లి వాసుదేవరావు, ప్రభాకర్‌రావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కెసిఆర్ అహంభావంతో 39 స్థానాలకే పరిమితం

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త:బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అహంభావం, మితిమరిన పోగరుతో పార్టీ నాయకులు, కార్యకర్తలను విస్మరించడం వల్లనే 39 స్థానాలకే పరిమితం అయ్యిందని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆరోపించారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, ప్రజలకు న్యాయం చేసి సుపరిపాలన అందించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ, హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించినప్పటికి బిజెపి 8 స్థానాల్లో గెలిచి 68 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం జనసేన పార్టీతో పోత్తు నష్టదాయకమైందని ఆయన ఎద్దేవ చేశారు.

## అంబేద్కర్ కళాశాలలో ఎన్‌సిసి డే సెలబ్రేషన్స్




చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాలలో ఎన్‌సీసీ డే సెలబ్రేషన్స్‌ను సోమవారం నిర్వహించారు. జాతీయ స్థాయిలో నవంబరు నెలలో చివరి ఆదివారం ఎన్‌సిసి డే సందర్భంగా కళాశాలలో ఎన్‌సిసి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జేసిఒ సుబేదార్ సుభాస్, పిఐ స్టాఫ్ ప్రకాశ్‌సింగ్, అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ కిరణ్‌కుమార్, సిటిఓ ఆఫీసర్ వెంకటేశ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన ఆటపాట, కళారూపాలు అందరిని అలరించాయి.

## ఓటమి నేర్పిన పాఠాలతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా

### కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

వివేకానందనగర్ కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలు 65వేలకు పైగా ఓట్లు వేసి తనకు మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని తాను ఓటమిపాలైనప్పటికీ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కూకట్‌పల్లిలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అర్హులైన వారికి పథకాలు అందేలా ప్రతి కార్యకర్త ప్రజలకి గుర్తు చేయాలని కోరారు. పోలింగ్ బూత్‌లు, బస్తీలు వారీగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగడాలు, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరించటం వేధింపులకు గురి చేసినప్పటికీ భయపడకుండా ఎంతో ఉత్సాహంతో ధైర్యంతో పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమికి అధైర్యపడకుండా రాబోయే పార్లమెంట్ గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపించేలా పనిచేయాలని కోరారు. అనంతరం ఎన్నికల్లో ఓటమిగల కారణాలపై పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, సత్యం శ్రీరంగం, పుష్పారెడ్డి, నాగిరెడ్డి, తూము వేణు, యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బషీర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి



తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను కలిసిన అంబర్‌పేట బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి కెటిఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం కెటిఆర్‌ను కలుసుకొని రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించాలని, అందుకు గౌరవ ప్రథమైన బాధ్యతలు అప్పగిస్తామని ఈ సందర్భంగా కెటిఆర్ పేర్కొన్నట్లు ఎడ్ల సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## 7నుంచి 'గుజరాతీ ఏక్తా మహోత్సవం'

### నగరంలో నాలుగు నెలలపాటు నిర్వాహణ



వివరాలు వెల్లడిస్తున్న తెలంగాణ గుజరాతీ సమాజ్ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: నగరంలోని తెలంగాణ గుజరాతీల కోసం గుజరాతీ ఏక్తా మహోత్సవం (జిఈఎం-24 )పేరుతో నాలుగు నెలలపాటు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలంగాణ గుజరాతీ సమాజ్ తెలిపింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన ఒకార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈనెల 7నుంచి ఏప్రిల్ 21వరకు నగరంలోని గుజరాతీలకోసం వివిధ రకాల ఈవెంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు నెలలపాటు జరిగే ఈకార్యక్రమాల్లో క్రికెట్, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కిడ్స్ ఫ్యాషన్ షో, మిష్ అండ్‌మిసెస్ తెలంగాణ గుజరాతీ, డ్యాన్స్ గుజరాతీ, దారియా, కడాకియా, వాయిస్ ఆఫ్ గుజరాతీ, నాచ్ బలియో ఇలా గుజరాతీ సాంప్రదాయాలన్నీ ప్రదర్శించబడతాయన్నారు. ఈఈవెంట్‌లకు ప్రతినిధులుగా తెలంగాణ గుజరాతీ సమాజ్ ప్రెసిడెంట్ ప్రేమల్ పరేఖ్, వైస్ ప్రెసిడెంట్ చందూలాల్ పటేల్, మన్సుఖ్ పటేల్, సెక్రటరీ మినల్ వఖారియా, కోశాధికారి -కృష్ణకాంత్ పారిఖ్, ట్రస్టీ చేతన్ భోగాని, చైర్మన్ జస్మత్ పటేల్ తదితరులు ఉన్నారని పేర్కొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి అభినందనలు

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో ప్రజల మద్దతు బిజెపి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారికి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజాసింగ్(గోషామహల్); కాటిపల్లి వెంకటరమణారరెడ్డి(కామారెడ్డి), పాయల్ శంకర్(అదిలాబాద్), డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు(సిర్పూర్), రామ్‌రావ్‌పవార్(ముథోల్), ఏలేటి మహేశ్వర్‌రెడ్డి(నిర్మల్), ధన్‌పాల్ సూర్యనారాయణ(నిజామాబాద్ అర్బన్), పైడి రాకేశ్‌రెడ్డి(ఆర్మూర్)లకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బిజెపి గణనీయమైన సంఖ్యతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, త్వరలోనే జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు.

## దొరల పాలన అంతమవటం శుభపరిణామం

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



సమావేశంలో ప్రసంగిస్తున్న సాయిబాబా

ముషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి, బడుగుల పాలన రావటం శుభపరిణామమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడులూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ముందుగా ఊహించిందేనని, ఈ విజయం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయకుండా విరమించుకున్న నాడే కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి, కాంగ్రెస్ విజయానికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో అధికారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియచేస్తున్నామని, అదేవిధంగా మానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కృషి చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, వివిధ పథకాల అమలులో జరిగిన అవకతవకలను సరిదిద్దాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, కప్ప కృష్ణగౌడ్, యువత శ్యాం, జి.యాదగిరిరావు, ఎస్.ప్రకాష్, యాదగిరి పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల మద్దతుతోనే ముఠాగోపాల్ గెలుపు సాధ్యమైంది

### బిఆర్ఎస్ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: ముషీరాబాద్‌లో పద్మశాలి సామాజికవర్గంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారానే స్థానిక ఎమ్మెల్యేగా ముఠాగోపాల్ భారీ మెజారిటీతో గెలుపొందారని బిఆర్ఎస్ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్ పేర్కొన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంగిశెట్టి జగదీశ్వర్ రావు మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న 11 పద్మశాలి సంఘాలు ముఠాగోపాల్‌కు సంపూర్ణమద్దతు ఇవ్వడం జరిగిందని, తనతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు, అదే విధంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేయడంతో పాటు మంచి ఫలితం వచ్చిందన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తలతో పాటు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బింగి నవీన్, రాపోలు రమేశ్, పున్న సత్యనారాయణ, ఆనంద్, పద్మశాలి సంఘం నాయకులు తలకొక్కుల సంజీవ్‌కుమార్, ఎ.శ్రీనివాస్, ఎన్.కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ నేత నాగేష్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వెంకటేష్ తదితరులు

## ప్రభుత్వ, ప్రైవేట్ పబ్లిక్ సెక్టార్ ఆస్తులను రక్షించడంతో ప్రైవేట్ సెక్యూరిటీల కీలక పాత్ర

### సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీస్ చైర్మన్ డిఎస్.రెడ్డి



పురస్కారాలను అందిస్తున్న సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీస్ చైర్మన్ డిఎస్.రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రభుత్వ, ప్రైవేట్ పబ్లిక్ సెక్టార్ ఆస్తులను రక్షించడంతో సెక్యూరిటీ సర్వీసెస్‌లో ప్రైవేట్ సెక్యూరిటీల పాత్ర ఎంతో ఉందని సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీస్ చైర్మన్ డిఎస్.రెడ్డి అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ దినోత్సవాన్ని సోమవారం గాంధీనగంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్.రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్తులను రక్షించడంలో కీలకపాత్ర నిర్వహించిన వారికి ప్రశంసాపత్రాలను అందించి ప్రసంగించారు. నేటి సమాజంలో ప్రైవేట్ సెక్యూరిటీల కీలకపాత్ర పోషిస్తున్నారని, అపార్ట్‌మెంట్ నుంచి మొదలుకొని ఎయిర్‌పోర్టు వరకు ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్‌లలో సేవలను అందిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఒక కోటి, తెలంగాణ రాష్ట్రంలో 40లక్షలపైచిలుకు ప్రైవేట్ సెక్యూరిటీలు పనిచేస్తున్నారని, అంతేకాకుండా 200 ప్రైవేట్ సెక్యూరిటీ కంపెనీలుగా అనేక మందికి ఉపాధి ఉద్యోగాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, పబ్లిక్ సెకార్ట్, ప్రజలు, సెక్యూరిటీలకు సేవలందిస్తూ అవకాశాలు కల్పిస్తున్న సెక్యూరిటీ కంపెనీలను కూడా ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మురహరిగౌడ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, బాలరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, గోపి, సురేశ్, నాగరాజు, కరెక్టే రవి, జాకబ్, సీతారామయ్య, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి తదితరులు

## మల్లారెడ్డికి పోచారం మున్సిపల్ నాయకులు అభినందనలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** మేడ్చల్ అసెంబ్లీ స్థానానికి రెండో దఫా ఎన్నికైన చామకూర మల్లారెడ్డిని సోమవారం పోచారం మున్సిపల్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద తరలివెళ్లి ఎమ్మెల్యేను అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు బి. జగన్ మోహన్ రెడ్డి, అబ్బవతి నర్సింహ, బోయపల్లి సత్తిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, అయోధ్య, చక్రపాణి తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీనేతకు ఘన సన్మానం



రంగాపూర్‌లో గోవర్ధన్ గౌడ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ డిసెంబరు4,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో బలహీనంగా ఉన్న ఉమ్మడి మండలాలు నందిగామ,కొత్తూరులలో పెదన్న పాత్ర పోషించి కాంగ్రెస్‌ను గట్టెకించిన కాంగ్రెస్ సీనియర్ నేత,ప్రముఖ పారిశ్రామిక వేత్త .జాండగూడెం గోవర్ధన్ గౌడ్‌ను రంగాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గోవర్ధన్ గౌడ్‌ను పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గోవర్ధన్ సెట్ మాట్లాడుతూ...షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలవడం మన అందరి అదృష్టంగా భావించాలని కోరారు. ఉమ్మడి మండలాల వ్యక్తి ఎమ్మెల్యే కావడం మనందరికి గర్వకారణమన్నారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు తోట యాదగిరి, తోట మైపాల్ జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,నవాబ్ పేట రవీందర్ గౌడ్,శేఖర్ గౌడ్,తదితరులున్నారు.

## సిద్ధుల గుట్టలో పూజలు చేసిన ఎంపిపి



సిద్ధుల గుట్ట శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపిపి ప్రియాంక

**నందిగామ డిసెంబరు4,ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ విజయం సాధించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నిరంతరం పార్టీ కోసం పని చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వీర్లపల్లి శంకర్ హయాంలో షాద్‌నగర్ నియోజకవర్గం మరెంతో అభివృద్ధిని సాధిస్తుందని ఆమె ఆకాంక్షించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** కార్తీకమాసం సందర్భంగా శివనామస్మరణతో షాబాద్ మండలంలోని చిన్నసోలిపేట్‌లోని శ్రీవీరభద్ర స్వామి ఆలయం, ముద్దెంగూడలోని శివాలయం, కొమరబండంలోని శ్రీబుగ్గరామేశ్వర స్వామి, షాబాద్‌లోని శివాలయం, మల్లారెడ్డిగూడలోని శ్రీమల్లిఖార్జున స్వామి,సాయిరెడ్డిగూడలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీక సోమవారంను పురస్కరించుకుని భక్తులు పలు ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలను వెలిగించుకునితమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతియేటా భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు.

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు



కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రుద్రారం గ్రామస్థులు

**షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** చేవెళ్ల సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మూడవ సారి గెలవడంతో సోమవారం ఎమ్మెల్యే యాదయ్య సొంత గ్రామం చించల్‌పేట్‌కు రుద్రారం గ్రామస్థులు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపు కోసం ఆహోర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని కాలె యాదయ్య తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ సతీష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్.మహేం దర్‌రెడ్డి, రమేష్, మాణిక్‌రెడ్డి, అజయ్‌కుమార్, కృష్ణ, కుమార్ తదితరులు ఉన్నారు.

# మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్



**బిఆర్ఎస్ నాయకుల్లో అయోమయం**
**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంతృప్తినివ్వని ఎన్నికల ఫలితాలు**
**ఓ వైపున రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం**
**మరో వైపున జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గెలుపు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటానికి పూర్తి మెజార్టీ దక్కటం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ మాత్రం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల గెలుపుతో జిల్లాలోని కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల్లో అయోమయం నెలకొని అంతగ సంతృప్తిలో కనిపించని పరిస్థితి దాపురించింది. ఈ నెల 3వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాలతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు ఓటర్లు సంతృప్తిని ఇవ్వలేదని స్పష్టం అవుతుంది. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతృప్తి పడుతున్నప్పటికీ స్థానికంగ అధికార పార్టీ ఎమ్మెల్యే లేక పాయే అనే విషయంలో కలతచెందుతున్నారు. ఇదే పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ అదే తంతుగ కొనసాగుతుంది. బిఆర్ఎస్ నాయకుల్లో రాష్ట్రంలో అధికారం రాకపోవటంతో నిరుత్సాహంలో ఉంటూ కనీసం స్థానిక ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ గెలుపొందిందన్న కొంత కొసమెరుపులో బిఆర్ఎస్ నాయకులు సంతృప్తిలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అధికారంలో లేకుండ పోయామన్న ఆవేదన సైతం గులాబి శ్రేణుల్లో కొట్టుమిట్టాడుతుంది. స్థానికంగ ఎమ్మెల్యే గెలిచినా రాష్ట్రంలో అధికారం లేక ఇటు ఏడవాలో, నవ్వాలో అర్థం కాని పరిస్థితి బిఆర్ఎస్ నాయకులు అయోమయంలో పడ్డారు. అటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నామన్న సంతోషంలో ఉన్నప్పటికీ స్థానికంగ పార్టీ ఎమ్మెల్యే లేకుండ పోయారన్న ఆవేదన కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతుందని చెప్పవచ్చు. ఏది ఏమైనా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల ఓటర్లు మాత్రం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలనే గెలిపించుకుని సత్తాచాటామన్న సంతోషంలో ఉన్నప్పటికీ, తీరా రాష్ట్ర వ్యాప్తంగ కాంగ్రెస్ గాలి వీచటంతో జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులందరు కూడ అయోమయంలో పడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల్లో మాత్రం రాష్ట్రంలో అధికారం చేపడుతున్నప్పటికీ అధికార పార్టీ స్థానికంగ ఎమ్మెల్యే లేక నవ్వాలో..ఏడవాలో అనే పరిస్థితి దాపురించింది. ఓ వైపున ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ గెలిచినప్పటికీ రాష్ట్రంలో అధికారంలో లేని పరిస్థితి బిఆర్ఎస్ నాయకులను కలవరపరుస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఇక కాంగ్రెస్ నాయకుల్లోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటికీ స్థానిక ఎమ్మెల్యేలుగ బిఆర్ఎస్ వారు గెలుపొందటంతో ఎటు తిరిగి సంతృప్తిగా లేని పరిస్థితి వారిని వెంటాడుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగా సంతోషంగ ఉన్నా స్థానికంగ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటూ లేకపోవటంతో ఆ పార్టీ శ్రేణులను కలవరపరుస్తున్నట్లుగ ఉంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయ నాయకులకు అంతగ సంతృప్తిని ఇవ్వలేదని లోలోపల మదనపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జిల్లాలో బిఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నప్పటికీ అధికారంలో లేకపోయామన్న ఆవేదన వారిలో కనిపిస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందనప్పటికీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం పట్ల వారు కూడ గ్రామాల్లో,పట్టణాల్లో సంబరాలు జరిపినప్పటికీ స్థానికంగ పార్టీ ఎమ్మెల్యే అంటూ లేకపోయిరి అనే వేదన వారిలో కనిపిస్తుందని చెప్పవచ్చు. ఈ 2023 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రంలో ఓ పార్టీ మెజార్టీ సాధించి అధికారం చేపట్టగా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలోనూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందటం చర్చనీయాంశంగ మారి రాజకీయంగ కలతకు గురిచేస్తుం దని పలువురు ఆయా పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మదనపడుతున్నట్లు స్పష్టం అవుతుంది. ఎమ్మెల్యేలతో సరిపుచ్చుకుంటామని బిఆర్ఎస్ శ్రేణులు, స్థానికంగ లేకున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటామన్న ధీమాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండే పరిస్థితి ఏర్పడి ఆయా పార్టీల రాజకీయ నాయకులను కలతకు గురిచేస్తుందని చెప్పవచ్చు.



బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి మున్సిపల్ నాయకులు

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షల వెల్లువ

**శంకర్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** చేవెళ్ల శాసనసభ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడంతో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గం నలుమూలల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆయనకు శభాకాంక్షలు చెబుతున్నారు. అత్యంత హోరా హోరీగా సాగిన పోటీలో యాదయ్య విజేతగా నిలిచి మూడోసారి చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేశారని అభినం



యాదయ్య మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి మండల నాయకులు

దనలతో ముంచెత్తుతున్నారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి, మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఆయన చేసిన మంచి పనులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాలె యాదయ్యను మూడోసారి గెలిపించాయని వారు సంబురాలు చేసుకున్నారు.



మేడ్చల్ సంబురాలు నిర్వయించిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కేతనం ఎగురవేయడంతో మేడ్చల్ పట్టణంలో ఆ పార్టీ నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు. అనంతరం బానాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పదేండ్ల అవినీతి బీఆర్ఎస్ పాలనకు చెల్లు చీటి పలికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టబెట్టారని అన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్‌తోనె న్యాయం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్ చాపరాజు, ఎంపీటీసీ కుమార్ యాదవ్, నాయకులు బాల్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, రవి ముదిరాజ్, వర్ధారెడ్డి, లింగం, వెంకటేష్, లక్ష్మణ్, రాజు, నరేందర్, అశోక్ గౌడ్, షైన్ పాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు



మాజీ మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్లారెడ్డికి మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మున్సిపల్, మండల పార్టీ నేతలు సోమవారం ఆయన నివాసానికి తరలివెళ్లి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అదే విదంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యేగా గెలు పొందిన రాజశేఖర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు కౌడె మహేష్, ఉమా నాగరాజు, స్వామి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సాయికుమార్, కో ఆప్షన్ సభ్యులు నవీన్‌రెడ్డి, మహమూద్ అలీ, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ రామస్వామి, నాయకులు నర్సింహారెడ్డి, విష్ణుచారీ, బాలమల్లేష్, రాఘవేం దర్ గౌడ్, మోహన్‌రెడ్డి, విజయ్ రావు, గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

**పూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పూడూరు మండలం కేంద్రం సమీపంలోని శ్రీ ధామగుం డం రామలింగేశ్వరాలయాన్ని సోమవారం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ స్వామివారి దయవల్ల నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో తనభర్త పరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారని తెలిపారు.ప్రజాసేవకోసం నిరం తరం తపనపడే రామ్మోహన్‌రెడ్డిని గెలిపించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాకంచెర్ల పెంటయ్య,కండ్లపల్లి శ్రీనివాస్ మండల పార్టీ నాయకులు పరుశురాం,గోపాల్, రాజా, పరమేష్, రాము,రమేష్,ప్రేమ్.పెద్ద నారాయణ.చిన్న నారాయణ.రాజు పాల్గొన్నారు.



దామగుండం రామలింగేశ్వరాలయంలో పూజలు ఉమా రామ్మోహన్‌రెడ్డి తదితరులు

## ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో శాసనసభ సాధా రణ ఎన్నికలను సజావుగా సమర్థవంతంగా నిర్వహించినందుకు టిఎన్జీవోల సంఘం నాయకులు సోమవారం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ కార్యా లయంలో సీపీ శ్వేతలకు పూల మొక్కలను అందజేసి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు, కౌంటింగ్ సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదు రాకుండా సమర్థ వంతంగా పని చేశారని తెలిపారు. జిల్లా టిఎన్జీవోల సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌తోపాటు ఎన్నికల అధికా రుల సూచనలు, సలహాలమేరకు ఉద్యోగులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింద న్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి తోడ్పడిన కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగార్వల్ రిటర్నింగ్ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సంఘంప్రతినిధులు సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, నగేష్, సుమన్, సాయి, శ్రీధర్, ఉపేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది

### పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అరు గ్యారెంటీల హామీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రం లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగి తీరుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అశీర్వాదించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పక్షణ కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఓటమి వెనక ఓ అధికారి అస్తం ఉందని అరోపించారు. సమావేశంలో పార్టీ నాయకులు గయా జుద్దీన్, రాశాద్, బైరి సాయి, అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హస్తగతం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మెదక్ కాంగ్రెస్ నేతల్లో జోష్ కనిపిస్తోంది. 34 ఏళ్ల తరువాత అధికారం దక్కడం, బీఆర్ ఎస్ పార్టీని ఓడించడంతో నేతలంతా ఫుల్‌ఖుషీగా ఉన్నారు. మెదక్ అసెంబ్లీ బ్లాక్‌పరిధిలోని మెదక్ పట్టణం, మండలం, హవేళిఘనపూర్, పాపన్నపేట మండలాల్లో భారీ లీడ్ రావడంతో ఆ పార్టీ నేతలంతా సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సొంతం చేసుకున్నారు. మైనంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో క్రియాశీలక పాత్ర పోషించిన నేతలతో కలిసి మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హహ్మద్ హఫీజ్ కార్యా లయానికి వెళ్లారు. మెదక్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్,కాంగ్రెస్ నేత శ్రీనివాస్ చౌదరి, నేతలు ఉన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**అమీన్‌పూర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని జీఎంఆర్ కన్వర్షన్ ఫంక్షన్ హాల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపిన అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ నుండి ఎమ్మెల్యే జీఎంఆర్ గెలుపుకు సంపూర్ణ సహకారం అందించిన అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి సన్నిధిలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

**శివ్వంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన వాకిటి సునితా లక్ష్మారెడ్డి సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందితే యాదాద్రి యాదగిరీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని మొక్కుకున్న మొక్కులు చెల్లించుకోవడానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా యాదగిరి గుట్ట స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి యాదాద్రి దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలకగా ఆలయ అర్చకులు ఆమెతో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. శివ్వంపేట మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు వాకిటి హనుమంత్‌రెడ్డి ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన కొక్కొండ రామవ్వ ఆదివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి మృతురాలి కుటుం బాన్ని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్, మండల బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ, నాయకులు నర్సింలు, భాస్కర్, కరుణాకర్, పిట్ల రమేష్, బోయిని రమేష్, పిట్ల నర్సింలు, మల్లేశ్, బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం ఉన్నారు.

## గ్రామాల్లో మిన్నంటిన సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న మోత్కుపల్లి గ్రామస్తులు

**కోట్‌పల్లి,డిసెంబరు 04, ప్రభాతవార్త;** వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్ భారీ మోజార్టీతో గెలుపొందడంతో మండలంలోని మోత్కుపల్లి, రాంపూర్, కంకణాలపల్లి, ఎన్నారం, బనాగసాన్‌పల్లి, బార్వాద్, తదితర గ్రామాలల్లో ఆదివారం నాడు రాత్రి సమయంలో డిజెలతో నృత్యాలు చేస్తు టాపాకాయలు పెల్చుతూ యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న మహిళలు, సంబరాలల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి, పి,నర్సింహారెడ్డి మాట్లాడుతూ.మా నాయకుడు భారీ మోజార్టీతో గెలిపొందడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఆరు గ్యారెంటీలు ప్రవేశ పెట్టిందో ప్రతి గ్రామంలో పథకాలు అందేవిధంగా చూస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తన ఓటుతో తగ్గిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. గ్రామాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తామని వారు పేర్కొన్నారు, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, ఖాజా, బాల్‌రాజ్, సురేష్, దుర్గుంచెర్వు పాండు, శ్రీకాంత్, మధవరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ విజయంపట్ల హర్షం



మాట్లాడుతున్న ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు

**కొడంగల్ డిసెంబర్ 4ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో హైద్రాబాద్‌లో 7 స్థానాల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు 7గురు అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కీ.గుల్షన్ అద్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు కొడంగల్‌లో టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటు గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అదే విధంగా కొడంగల్‌లో భారీ మోజార్టీతో విజయం సాధించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.పీసీసీ హోదాలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణా రాష్ట్రానికి సీఎం అయితే గర్వించదగ్గ విషయమని అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయులు ఎండీ.సర్తజ్ హుస్సేన్,సయ్యద్ ముస్తాఫా,షేక్ రుమాన్, ఎండీ.అజర్,ఎండీ.అమీర్,ఎండీ.సైఫాన్,అర్షద్,మహముద్,ఎండీ.ఒహాన్,పాషా,దానిష్,అయ్యూబ్,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## 8న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మొయినాబాద్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీ శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సంధ్య తెలిపారు. సోమ వారం నాడు ప్రభాతవార్త ప్రతినిధితో ఎంపిడివో మాట్లాడుతూ ఎంపిపి నక్షత్రం జేవంత్ అధ్యక్షతన ఈ సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగే ఈ సర్వసభ్య సమావేశా నికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావా లని కోరారు. ఈ సమావేశంలో పాల్గొని గత మూడు నెలలుగా చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంకా మిగిలిన సమస్యలు ఉంటే వాటి గురించి వివరించి పరిష్కరించుకోవాలని కోరారు.

## పూడూర్‌లో ఘనంగా మహాపడిపూజ

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను సోమవారం అంగరంగవైభవంగా జరిగింది. గ్రామంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి వార్డు సభ్యుడు ఇటబోయిన శశికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో 18వ మహాపడి పూజను నిర్వయించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసి అర్చకుడు వెంకటేష్ శర్మ బృందం సభ్యుల మత్రోచ్చరణల మధ్య శశికుమార్ స్వామివారికి అభిషేకం, పూజలు నిర్వయించి, పడి ముట్టించాడు. గాయకుడు శ్రీనివాస్ రాజు భక్తి పాటలతో ఆలయ ప్రాంతమంతా స్వామి వారి నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాజేశ్వర్, మాధవచారీ, మల్లారెడ్డి, సర్పంచ్ బాబుయాదవ్, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల అయ్యప్ప స్వామి మాలధారకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వయిస్తున్న గురుస్వామి ,మహాపడి పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, POOLAPALLY JYOTHI, 1-37/A, Ibrahimpalle, Damargidda, K.V. Rangareddy, TS. Changed my name as PAINDLA NANDINI, W/o Paindla Venkat Reddy.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## కెసిఆర్‌తో ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు భేటీ

**మర్కుక్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చర్చించినట్లు సమాచారం. భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై ముందుకు ఎలా సాగాలన్న విషయాలపై చర్చించినట్లు తెలిసింది. హైద్రాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో భేటీ అయిన తర్వాత ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నట్లు తెలిసింది. కెసిఆర్‌తో భేటీ అయిన వారిలో హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ప్రజా తీర్పును శిరసావహిస్తాం : మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ప్రజా తీర్పును శిరసావహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు రాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో ఆమె మాట్లాడారు. 25 ఏళ్లుగా ఉద్యమంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, అధైర్యపడకుండా ముందుకు సాగినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఆడబిడ్డగా ఆదరించి సహకరించారని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానన్నారు. ఓటమిని గెలుపుగా భావిస్తూ ముందుకు వెళ్దామని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులు అధైర్య పడకుండా ప్రజలకు అండగా నిలవాల న్నారు. ఎన్నికల్లో శ్రమించిన కార్యకర్తలు, నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఒక్క ఓటమితో పార్టీ నాయకులు కార్యకర్తలు నిరాశకు లోనవద్దని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమిని అంగీకరిస్తున్నామని, ప్రజా తిర్పును గౌరవిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో పద్మాదేవేందర్‌రెడ్డి స్వల్ప మెజార్టీతోనే ఓడిపోయారని, ఎవరూ అధైర్య పడోద్దని, ఓడినా, గెలిచినా ప్రజల్లో ఉంటూ ప్రజల తరపున పోరాడుతామని అన్నారు. ఈ ఎన్నికల్లో తీవ్రంగా శ్రమించిన నాయకులకు, ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటామన్నారు. ఎక్కడ పొరపాటు జరిగిందో విశ్లేషించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్, మంచాల లక్ష్మణ్, సాయం పోచయ్య, సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు సుధాకర్, బాగారెడ్డి, ప్రభాకర్ ఉన్నారు.

# పొన్నం గెలుపు నియోజకవర్గ ప్రజల గెలుపు

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**హుస్నాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సిపిఐ బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ గెలుపు హుస్నాబాద్ నియోజకవర్గ గెలుపు అని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సోమవారం పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పవన్ మాట్లాడుతూ తమ ప్రధాన శత్రువులైన బిఆర్ఎస్, బిజెపిలను ఓడించేందుకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నామన్నారు. గతంలో హుస్నాబాద్ గడ్డపై జరిగిన 15 ఎన్నికల్లో 8సార్లు పాలించిన కమ్యూనిస్టు పార్టీకి సీటు కేటాయించకపోయినా పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను పార్టీ ఆదేశాల మేరకు గెలిపించుకోవడం కోసం ఆహర్నిశలు కృషిచేశామన్నారు. 2018లో సిపిఐ అభ్యర్థిగా జాతీయ ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి బరిలోనిలిచినప్పుడు 46వేల పైచిలుకు ఓట్లు వచ్చాయన్నారు. తమ పార్టీకి సంబంధించిన ఓట్లను పొన్నం ప్రభాకర్‌కు వేయించి గెలిపించు కున్నామన్నారు. పొన్నం ప్రభాకర్ గెలుపులో జర్న లిస్టుల పాత్ర కీలకంగా ఉందని, నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంత సమస్యలను ఎప్పటికప్పుడు అందిస్తూ జర్నలిస్టులు ప్రజల గొంతుగా పని చేశారన్నారు. ప్రజలు ఏ మార్పు కావాలని కోరుకుని పొన్నంను గెలిపించారో ఆ బాధ్యతను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తూనే పెండింగ్‌లోఉన్న ప్రాజెక్టులను, ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులతో మాట్లాడి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అంతే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. గడిచిన 75 ఏళ్లలో ఇంతవరకు ఈ ప్రాంతానికి మంత్రి వర్గంలో చోటు దక్కలేదని, ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు చోటుదక్కుతుండడం సంతోషకరమైన విషయమ న్నారు. ప్రజలను గొర్లు, బర్లుగా చూసిన నియంత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అని ప్రజాస్వామ్యం లో ప్రజలను విస్మరిస్తే తగిన సమయంలో సరిగ్గా బుద్ధిచెబుతారని ప్రస్తుతం రాష్ట్రంలో అదే జరిగిందన్నారు.



మాట్లాడుతున్న మంద పవన్

సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్, ఎడల వనేష్, నాయకులు జాగిరి సత్యనారాయణ, కొయ్యడ సృజన్‌కుమార్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, మాడి శెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాములలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారులో గల ఇందూరు ఇంజనీరింగ్ కాలేజీలో నాలుగు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో ఈవీఎం మిషన్లను కలెక్టరేట్ పక్కనగల ఎన్నికల సంఘం గోదాం, కొండపాక మార్కెట్ కమిటీ గోదాములలో భద్రపర్చారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అయా గోదాములను సందర్శించి గోదాముల వద్ద చేపట్టిన రక్షణ చర్యలను పరిశీలించారు. ఈవీఎంలకు ఎన్నిక సంఘం అదేశాల మేరకు 24 గంటలు గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైన అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీసు సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఎటికి తెలిపారు. లాగ్ బుక్‌లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్‌లు ఉన్నారు.

## కనులపండుగగా శివపార్వతుల కళ్యాణం



కొండపోచమ్మ వద్ద శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని జగన్మాతగా విరాజిల్లుతున్న శ్రీ కొండపోచమ్మ అమ్మ వారి వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శివపార్వతుల కళ్యాణం వేదపండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్, అర్చకులు తిరుపతి, లక్ష్మణ్, కృష్ణ, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరిబాబు, అంజయ్య, చందు, సుధాకర్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో మంచి ప్రతిభ కనబర్చాలి

**-జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్**



కబడ్డీ క్రీడాకారులతో ఎన్‌సి.సంతోష్

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలలో సిద్దిపేట జిల్లా జట్టు క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నేతిచిన్న సంతోష్ సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరుగనున్న 70వ సీనియర్ మహిళా కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేయడంతో పాటు శిక్షణ సమయంలో భోజన వసతి, రవాణా ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంట నోళ్ళ శివకుమార్, కోచ్ చిల్లీ మహేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే

**-డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి**



నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 4.ప్రభాతవార్థ:** నర్సాపూర్‌లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు, మద్యం పంచి గెలిచారని వారు ఆరోపించారు. ఈ మేరకు నర్సాపూర్ లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. కార్యకర్తలు భయాందోళనలు చెంద వల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో మన ప్రభుత్వమే ఏర్పడగా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అందుబాటులో ఉండి ఆదుకుంటామని వారు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంగా గ్రామాల్లో ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో సంబరాలు జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, సోమన్నగారి రవిందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హంసీబాయి, శ్రీనివాస్‌గుప్తా, నవీన్‌గుప్తా, మల్లేషం, సుదర్శన్‌గౌడ్, రాదాకృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్, ఆనంద్ యాదవ్, నర్సింలు, రాజాగౌడ్, దొంతి రవి, దేవిసింగ్ పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సజావుగా ఎన్నికలు

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి**

**జహీరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** అందరి(ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అధికారసిబ్బంది తదితర) జహీరాబాద్ శాసన సభ ఎన్నికలను విజయవంతంగా ప్రశాంతంగా ముగించగలిగామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటినుంచి కౌంటింగ్ ప్రక్రీయ ముగిసేవరకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, మీడియా జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సమకరిం చిన ప్రతి ఒక్కరికి రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విజయోత్సవ ర్యాలీ



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్4 ప్రభాతవార్త:** నేడు ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన కొల్చారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కొల్చారం గ్రామానికి ఉదయం 9 గంటల వరకు రావాలని కోరారు. విజయోత్సవ ర్యాలీ మండల కేంద్రమైన కొల్చారం గ్రామం చుట్టుముట్టిన తరువాత వరిగుంతం గ్రామాని వెళ్లి తిరిగి హైవే మీద అప్పాజిపల్లి, పోతంశెట్టిపల్లి, చిన్నఘపూర్, ఏడుపాయల కమాన్, కిష్టాపూర్, రాంపూర్ గ్రామంలో ముగుస్తుందని తెలిపారు. తప్పకుండా అన్ని గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్**



విలేకరులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్

**కొల్చారం, డిసెంబర్4 ప్రభాతవార్త:** ఎవరూ అధైర్య పడాల్సి న అవసరం లేదు.. మన ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. మనకు అండగా రాజన్న ఉన్నాడు.. రాజన్నకు మనం సహకరిద్దాం.. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం జెండా ఎగురవేద్దామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, పార్టీ సీనియర్ నేతలు దేవన్నగారి శేఖర్, మహేశ్వర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశంగౌడ్, దేవన్నగారి శేకర్, మహేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్యలో జరిగాయని, చివరికి ధర్మం గెలిచిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. అధికార బలం, ఆర్థిక బలంతో బీఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటే, కేవలం ప్రజా బలంతో కాంగ్రెస్ పార్టీ బరిలో ఉందని అన్నారు. ఏది ఏమైనా చివరికి ప్రజా బలం గెలిచిందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి రాజన్నకు 80 వేలకు పై చిలుకు ఓట్లు వచ్చాయన్నారు. ఏవైతే ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీలున్నాయో వాటిని తూచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. రోజన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ఉంటూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికి వెళ్లే విధంగా చూసే బాధ్యత మనదే అన్నారు. నాలుగున్నర సంవత్సరాల నుండి తమ వెన్నంటి ఉన్న ఆవుల రాజిరెడ్డి ఓటమి చెందినప్పటికీ, నైతికంగా మన వెంటే ఉంటూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తారన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు వెళ్లాలని, భవిష్యత్తులో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలంటే ప్రజలతో మమేకమై వారి బాగోగులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బాలరాజ్, కొప్పుల జైరాంరెడ్డి, గోవర్ధన్, పట్లోరి అనిల్, సయ్యద్ అక్రమ్, అప్పాజిపల్లి గ్రామ అధ్యక్షులు ఫాహద్, విఠల్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, అరిగె కిష్టయ్య, శ్రీహరి, నాగులగారి మల్లేష్‌గౌడ్, మహేశ్వర్‌గౌడ్, దేవన్నగారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఇంటర్ ప్రథమసంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండలంలోని హద్నూర్ గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... హద్నూర్ గ్రామానికి చెందిన పోలేకర్ సాయికిరణ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమసంవత్సరం చదువుతున్నాడు. డిసెంబరు 29వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన సాయికిరణ్ రాత్రికి ఎంతకూ తిరిగి రాక పోవడం తో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితుల వద్ద వాకాబు చేసినా ప్రయోజనం లేక పోయింది. డిసెంబరు 1వ తేదీన హద్నూర్ పోలీసు ఠాణాలో సాయికిరణ్ కనిపించడం లేదని తండ్రి రమేష్ పోలేకర్ ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి రాముునాయుడు తెలిపారు.

# కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగలేదు

**-పటాన్‌చెరు కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్**

**రామచంద్రాపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పటాన్‌చెరు శాసన సభ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్‌లో ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించలేదని కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రజలందరికి అందేలా తన వంతు కృషి సల్పుతానన్నారు. పటాన్‌చెరులో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికల జరగలేదని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏకపక్షంగా విధులు నిర్వహించారని మండిపడ్డారు. 12 నుంచి 18వ రౌండ్ వరకు ఓట్ల లెక్కింపు డిస్ ప్లే చేయలేదని, కాంగ్రెస్ ఏజంట్లు పలు మార్లు రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. తన సంతకం లేకుండానే బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి గెలుపును ప్రకటిస్తూ ధృవీకరణ పత్రం అందించడం సరికాదన్నారు. స్వల్ప మెజార్టీతో ఓడిపోయినా నైతికంగా పటాన్‌చెరులో కాంగ్రెస్‌దే విజయం అన్నారు. రీకౌంటింగ్ చేయాలని, ఆరో తీరుపై కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో మార్పుకు ప్రజలు తీర్పు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న పటాన్‌చెరు కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి

**-హ్యాట్రిక్ విజయం మరింత బాధ్యత పెంచింది**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



మహిపాల్‌రెడ్డిని కలిసిన మహిళలు

**పటాన్‌చెరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం నుండి మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మరింత బాధ్యతతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ సంక్షేమాన్ని మరింత విస్తృతం చేస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గం నుండి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# ఆదరించి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటా

**-బిఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, డిసెంబర్ 4.ప్రభాతవార్థ:** నర్సాపూర్ అసెంబ్లీకి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉన్న తనను ప్రజలు అశీర్వదించి ఆదరించి గెలిపించనందులకు తాను వారికి అందుబాటులో ఉండి ఆదుకుంటానని బిఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మా కుటుంబం ప్రజలకు చేసిన సేవలను గుర్తించి తనకు రాజకీయ బిక్ష పెట్టింది నర్సాపూర్ ప్రజలేనన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం కార్యకర్తల కష్ట ఫలితమే నా గెలుపునకు కారణమన్నారు. ఈ మేరకు నర్సాపూర్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లి అధికారంలోకి వస్తుందని భావించానని ప్రజల తీర్పుకు అనుగుణంగా ప్రతి పక్షంలో ఉండి ప్రజలకు మరింత సేవలందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అంతేగాక నా విజయానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. తనకు బిఆర్ఎస్ నుండి టికెట్టు రాకున్నా సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు సునీతాలక్ష్మారెడ్డి ని నర్సా పూర్ ఎమ్మెల్యేగా గెలిపించుకు రావాలని సూచించగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నా విజయానికి ఎంతగానో కృషి చేశాడని తెలిపారు. ఈమేరకు తన విజయానికి కృషి చేసిన నర్సాపూర్ ప్రజలకు ముఖ్యంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిలాన్యాస కార్యక్రమానికి ఆహ్వాన పత్రికల అందజేత



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**శివ్వంపేట, డిసెంబర్4 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠంలో శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మించబోయే జగద్గురు దత్తాత్రేయ మహాస్వామి మందిర నిర్మాణంతో పాటు షిరిడి సాయిబాబా మందిర నిర్మాణానికి వచ్చే నెలలో డిసెంబర్ 7న శ్రీ విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ కర కమలములచే నిర్వహించబోయే శిలాన్యాస కార్యక్రమానికి తప్పకుండా రావాలని కోరుతూ శ్రీ గురుపీఠం ట్రస్టు సభ్యులు మారెళ్ల మోహన్‌రావు సోమవారం సాయి సత్సంగ ప్రవచకులు, సాయివాగ్గేయకారులు కృష్ణావర్జుల రాజేంద్రప్రసాద్‌కు ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానించడం జరిగింది. సాయిసత్సంగ ప్రవచకులు, ప్రముఖ రచయిత మైనంపాటి ప్రసాద్‌కు, షిరిడి సాయి భక్తులు, సాయిదర్బార్ ట్రస్టీ మండవ శ్రీధర్‌కు కూడా మారెళ్ల మోహన్‌రావు శ్రీగురుపీఠం శిలాన్యాస ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానించారు. డిసెంబర్ 7న ఉదయం 8.40 గంటలకు దివ్యమైన ముహుర్తంలో అతిరథ మహారథుల పాల్గొననున్న శ్రీగురుపీఠంలో అత్యంత వైభవోపేతంగా జరగబోయే శిలాన్యాస కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఆహ్వానించడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం

**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య**

**రాయపోల్, డిసెంబర్4 ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహించి నియోజకవర్గ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజల తరుపున నిరంతరం వారి సమస్యల పట్ల పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసారన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి జరగడంతోనే దుబ్బాక నియోజకవర్గ ప్రజలు సానుభూతితో ఆయనకు ఓటేసారని అన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ప్రజాస్వామ్య గెలుపు కాదని, రానున్న రోజుల్లో దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దయా కర్‌రెడ్డి, మండల యువజక విభాగం అధ్యక్షులు దయాకర్, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి, దుర్గాప్రసాద్, రవి, రమేష్, సాజీద్, మహేష్, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాయపోల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు